## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పాఠకులకు మరింత చేరువయ్యేందుకు ప్రజా చైతన్యమే లక్ష్యంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, ఖమ్మం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ, నిర్మల్, నారాయణపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి, హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 69 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00



### పదేళ్ళ అభివృద్ధికి.. రెండేళ్ళ అరాచకానికి

# మధ్య పోరు

- జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్‌లో పాల్గొన్న కెటిఆర్
- జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కెటిఆర్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు. ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎదురు చూస్తున్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు

2లో

### జూబ్లీహిల్‌లో నామినేషన్ వేసిన

# మాగంటి సునీత

- కెటిఆర్, తలసాని తదితరుల హాజరు




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి, దీదీప్య రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను


2లో

### మావోయిస్టులకు

# వరుస దెబ్బలు

- సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల
- అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
- నేడు ఛత్తీస్ గడ్ సిఎంముందు లొంగిపోతారని ప్రచారం
- సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు





(ఆకాంక్ష న్యూస్)


నాగపూర్/హైదరాబాద్, అక్టోబర్ 15 : ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హెూంమంత్రి హెచ్చిరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే... లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను

2లో

### జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా

# లంకల దీపక్ రెడ్డి

- ఖరారు చేసిన బిజెపి అదిష్టానం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీ హిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ పక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణిం చారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక

2లో




# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

- ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా
- ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా
- జాగృతి జనం బాట చేపట్టిన కవిత
- పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట

2లో

### జర్నలిస్టుల సంక్షేమానికి

# అత్యంత ప్రాధాన్యత

- త్వరలో అక్రిడిటేషన్ పాలసీ - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల

2లో

### హ్యామ్ రోడ్ల నిర్మాణంపై

# నేటి కేబినేట్‌లో నిర్ణయం

- అధికారులతో సమీక్షించిన మంత్రికోమటిరెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచారు. రోడ్లు, భవనాలు శాఖపై సవిరీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి సవిరీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి

2లో

### పుట్టెడు దుఖంలో ఉన్న

# ఆడబిడ్డను అవమానిస్తారా

- మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడుతారా
- చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాల్సిందే
- కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : భర్తను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు



ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని

2లో

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 15 : బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న

2లో

# పదేళ్ల అభివృద్ధికి... రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు



మొదటిపేజీ తరువాయి

ఆగాలని హైదరాబాద్ నగర పేదలు కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని.. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని.. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నారన్నారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్ అన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉందని.. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ గారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. సునీతకు సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశించారని.. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలువబోతున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్‌లో నామినేషన్ వేసినమాగంటి సునీత

మొదటిపేజీ తరువాయి

రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉప ఎన్నికల కోసం ఎన్నికల సంఘం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 21 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 11న ఉప ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. అదే నెల 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు.

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్య మైంది.

## హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రేపు క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయం రాష్ట్ర రోడ్ల నిర్మాణానికి మైలురాయిగా ఉంటుందని, వచ్చే 30 నెలల్లో తెలంగాణలో 'దేశంలోనే బెస్ట్ రోడ్స్' అనే పేరుని అందించగల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం దశలవారీగా, హ్యామ్ విధానం ప్రకారం అమలు చేయబడనుంది. అదేవిధంగా, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచి, అత్యంత త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

## బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరపున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బ్జడెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

మొదటిపేజీ తరువాయి

పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని



అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని..సామాజిక తెలంగాణ సాధించుకోలేక పోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా

మొదటిపేజీ తరువాయి

కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్ లోకి చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసిందనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలన్నారు.వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది..హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది.కానీ గోదావరి పుష్కరాలకు..ఆంధ్రప్రదేశ్‌కి రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. 'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే..రాష్ట్రానికి మీరుచేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ.2,585, వడ్లకు రూ.2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. అన్నారు. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ.1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతుధర పెంచి వడ్లకు పెంచకపోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలని పేర్కొన్నారు. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ.2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీ టీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళ్లు, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు.

# మావోయిస్టులకు వరుస దెబ్బలు



మొదటిపేజీ తరువాయి

అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు విరీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

## రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

మొదటిపేజీ తరువాయి

అప్రూవల్ పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్‌లో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జా జరిగినట్లు నిర్ధరించారు. ఈ క్రమంలో బుధవారం ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ప్రహరీలు నిర్మించుకుని వేసిన షెడ్‌లు, రూమ్‌లను తొలగించారు. అనంతరం ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో విరీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్‌తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు.

## జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు.మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

## క్యూరింగ్ కోసం నీళ్లు కొడుతుండగా విషాదం



పెద్దపల్లిటౌన్, అక్టోబర్ 15 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కునారం రోడ్ వద్ద బుధవారం విషాదకర ఘటన చోటు చేసుకుంది. నూతన ఇంటి నిర్మాణంలో నిమగ్నమైై ఉన్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే... పట్టణానికి చెందిన వెలిచాల రమేష్ ఇటీవల తన కొత్త ఇంటి నిర్మాణ పనులు చేపట్టాడు. అయితే ఇంటి క్యూరింగ్ కోసం నీళ్లు కొడుతున్న సమయంలో విద్యుత్ వైరు తగలడంతో రమేష్ కరెంట్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గమనించి విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రమేష్ మరణంతో స్థానికుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎర మనోజ్ కుమార్ ఎంపిక



మంథని,అక్టోబర్15(ఆకాంక్ష) : మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో (బాలుర )లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎర మనోజ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఈనెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చేరువులో నిర్వహించనున్న తెలంగాణ 69 వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆటల పోటీలకుమనోజ్ కుమార్ ఎంపిక అయినట్లు తెలిపారు. మనోజ్ కుమార్ రాష్ట్రస్థాయిలో రాష్ట్రస్థాయి ఆటల్లో పాల్గొంటున్న సందర్భంగా పాఠశాల పి ఇ టి ఏ మాధురి పాఠశాల సిబ్బంది అభినందించారు.



# నేషనల్ ఛాంపియన్షిప్ టెక్నికల్ అఫిషియల్‌గా ఎరవేన అజయ్

పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 15 (ఆకాంక్ష) : హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అక్టోబర్ 16 నుంచి 18 వరకు జరగనున్న 5వ ఇండియన్ ఓపెన్ అండర్-23 నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో పెద్దపల్లి జిల్లా ప్రతినిధిగా ఎరవేన అజయ్ టెక్నికల్ అఫిషియల్‌గా నియమితులయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ సీబీఎస్ఈ స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా (పి.ఈ.టి) విధులు నిర్వహిస్తున్న అజయ్ స్వస్థలం పెద్దకల్వాల గ్రామం కాగా ఈ విషయాన్ని పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్ము గట్టయ్య మీడియాకు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయి క్రీడా వేడుకల్లో మన జిల్లాకు చెందిన అజయ్ టెక్నికల్ అఫిషియల్‌గా ఎంపిక కావడం గర్వకారణం. ఇది యువతకు ప్రేరణాత్మక ఘట్టం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రినిటీ స్కూల్ చైర్పర్సన్ దాసరి మమత ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సర్బరి ముఖర్జీ, వైస్ ప్రిన్సిపాల్ రాహుల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అజయ్‌కు అభినందనలు తెలియజేశారు. అజయ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా ప్రతిష్ఠను నిలబెట్టాలని వారు ఆకాంక్షించారు.జిల్లా స్థాయిలో క్రీడాకారులఎంపిక,శిక్షణలో ఎరవేనఅజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన కృషి ఫలితంగా పలువురు విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని స్కూల్ యాజమాన్యం పేర్కొంది.

# ఆవేదన వ్యక్తం చేస్తే దానిని సీరియల్ అంటారా...?

### - వరుసగా నోరు జారుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్...
### - సొంత నేతలపై కూడా పొన్నం వివాదాస్పద వ్యాఖ్యలు...
### - మహిళా కమిషన్ నోటీసులు ఇవ్వరా...? ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ప్రశ్న



హైదరాబాద్ అక్టోబర్ 15 (ఆకాంక్ష): మాగంటి సునీత కన్నీళ్లు పెడితే అది "డ్రామా, సీరియల్" అని వ్యాఖ్యానించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఇప్పటి వరకు ఈ వ్యాఖ్యలపై నోటీసులు ఇవ్వక పోవడాన్ని ఆయన ప్రశ్నించారు. మాగంటి సునీత మాజీ ఎమ్మెల్యే మాత్రమే కాదు, ఒక మహిళ కూడా. ఆమె ఆవేదన వ్యక్తం చేస్తే దానిని సీరియల్ అంటారా? ఇది సిగ్గుచేటు. మహిళల గౌరవం గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణం. మహిళా కమిషన్ ఎక్కడుంది? ఎందుకు మౌనంగా ఉంది?" అని ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గతంలో మహిళా కమిషన్ చూపిన కఠిన వైఖరిని గుర్తు చేశారు. కేటీఆర్ బస్సులో మహిళలు ప్రయాణిస్తుంటే చేసిన కామెంట్‌పై కమిషన్ వెంటనే స్పందించింది. ఆయనను కమిషన్ ఎదుట హాజరు అయ్యే వరకు పట్టుబట్టింది. అయితే ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళను అవమానించే వ్యాఖ్య చేసినా ఎందుకు నిశ్శబ్దం? నోటీసులు ఇవ్వరా?" అని ప్రశ్నించారు. ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనేకమంది నెటిజన్లు కూడా మహిళా కమిషన్ స్పందన కోరుతున్నారు. రాజకీయ నాయకులు మహిళలపై వ్యాఖ్యానించే విషయంలో సమాన ప్రమాణాలు పాటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై మహిళా సంఘాలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మహిళా కమిషన్ తక్షణమే స్పందించి నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయ వర్గాల్లో ఈ ఘటన చర్చనీయాంశమైంది. మహిళా గౌరవంపై ఎప్పుడూ నినాదాలు చేసే నేతలే, ఇప్పుడు అలాంటి మాటలు మాట్లాడడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి

### - ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించేలా ప్రణాళిక
### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి,అక్టోబర్15(ఆకాంక్ష) : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో మద్దతు ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలుపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఓపెన్ చేయాలని, ఒకేసారి ధాన్యం భారీగా రాకుండా క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. మన కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి వేగవంతంగా జరిగేలా పటిష్ట వ్యవస్థను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో హార్వెస్టర్లతో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నవంబర్ చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. నవంబర్ నెలలో ప్రతిరోజు మన పెద్దపల్లి జిల్లాలో 10 నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు కురిసే సమయంలో టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మైనార్టీ పాఠశాల విద్యార్థిని



మంథని,అక్టోబర్15(ఆకాంక్ష) : మంథని మైనారిటీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న పుట్ట సంజన కరీంనగర్ లో జరుగుతున్న అండర్ 14 కబడ్డీ (బాలికల) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి శ్యామల తెలిపారు. ఈనెల 16 17 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరిగే అండర్ 14 తెలంగాణ 69వ రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు సంజన పాల్గొంటున్న సందర్భంగా పాఠశాల పి ఇ టి స్వర్ణలత,పాఠశాల సిబ్బందితో పాటు విద్యార్థులు అభినందించారు.




# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవు

### - రైతులు సహకరించాలి...
### -ఎస్సై దీకొండ రమేష్

ఓదెల,అక్టోబర్ 15(ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా ఓదెల మండల పరిధిలో రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబెట్టే రైతులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన రాత్రి వేళల్లో వాహనదారులు అవగాహన లేక ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు ఈ విషయం గమనించి రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా ఉండాలని సూచించారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం నిర్మించిన రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, అటువంటి చర్యలు చట్టపరంగా నేరమని హెచ్చరించారు. ఎవరైనా రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే, ఆయా ధాన్య యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని ఎస్సై రమేష్ స్పష్టం చేశారు. రైతులు రోడ్లకు సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో లేదా పొలాల్లోనే ధాన్యం ఆరబెట్టేలా చూడాలని, డబుల్ రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం పూర్తిగా తప్పు అని తెలిపారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు సంభవించాయని గుర్తుచేస్తూ, ఈ విషయంలో రైతులు అవగాహన పెంచుకొని పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. రహదారులపై రవాణా సాఫీగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, రైతులు తమ ధాన్యాన్ని రక్షించుకునే క్రమంలో ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయకూడదని ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి భూషణ వేణి రమేష్ గౌడ్ దరఖాస్తు



పెద్దపల్లిటౌన్, అక్టోబర్ 15(ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఈ క్రమంలో మంథని పట్టణంలోని నరసింహ శివ కిరణ్ గార్డెన్‌లో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణ వేణి రమేష్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తన దరఖాస్తును సమర్పించారు. ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ జై కుమార్ కి భూషణ వేణి రమేష్ గౌడ్ పార్టీ కోసం నిర్వహించిన కార్యకలాపాల వివరాలతో కూడిన దరఖాస్తు ఫారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో ప్రారంభమైన తన రాజకీయ ప్రయాణం గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల అచంచల విశ్వాసంతో కొనసాగుతోందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవాన్ని వివరించారు. ప్రస్తుతం టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, పెద్దపల్లి ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలోనూ నేనెప్పుడూ వెనుకడుగు వేయలేదు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన నాయకుయుడిగా, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి నాకు ఇవ్వాలని ఆశిస్తున్నాను. సంస్థ బలోపేతం కోసం నిస్వార్థంగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





సుల్తానాబాద్,అక్టోబర్ 15(ఆకాంక్ష) : మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరును మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. గత వారం రోజులుగా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కావడంతో వాటిని అధిగమించి మానేరు వాగులో బావిని పరిశీలించిన అనంతరం బాగుపరచిన మోటార్లను బావిలోకి దింపి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మానేరు వాగు త్రాగునీరు యధావిధిగా సప్లై చేపట్టడంతో బుధవారం నల్లాల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతున్న నీరును పరిశీలించారు. వాటర్ ట్యాంకులను బావిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన తాగునీరును ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని బ్లీచింగ్ పౌడర్ కల్పిన నీరును సరఫరా చేపడుతున్నామని తెలిపారు. ఇంటికి 45 నిమిషాల చొప్పున నీరును అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు కొళాయి ద్వారా వచ్చే నీళ్లను పొదుపుగా వినియోగించుకోవాలని త్రాగునీరు అవసరాలకు వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏవైనా ఎదురవుతే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట వాటర్ సప్లై సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లకు కొత్త భవనాల కోసం కృషి..

## - అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు నూతన డ్రెస్ కోడ్ వస్త్రాలు పంపిణి

## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి,అక్టోబర్15(ఆకాంక్ష) :పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో బుధవారం పెద్దపల్లి నియోజకవర్గంలోని 305 మంది అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు నూతన డ్రెస్ కోడ్ వస్త్రాలను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాలా గ్రామాల్లో అంగన్వాడి భవనాల సమస్యలు ఉన్నాయని, సెంటర్లలో పిల్లలకు టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇంట్లో తల్లి తల్లితో సమానంగా వీరు పిల్లల పట్ల అంకితభావంతో సేవలు అందిస్తున్నారని చెప్పారు. పిల్లలకు ఒకవైపు నర్సరీ విద్యను అందిస్తూనే మరోవైపు మంచి పోషకాలతో ఉన్న పదార్థాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేస్తూ పూర్తి పారదర్శకంగా అంగన్వాడి సేవలను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త డ్రెస్ కోడ్ వస్త్రాలను అందించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిడిపిఓ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కు పూర్వ వైభవం

## - పెద్దపల్లి జిల్లాలో ప్రజాస్వామ్య బద్ధంగా డిసిసి ఎన్నికలు

## - ఏఐసీసీ పరిశీలకుడు డా. జయకుమార్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు...



పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 15 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్‌లో ఏఐసీసీ పరిశీలకులు, తమిళనాడు మాజీ ఎంపీ డాక్టర్ జయ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి ఎన్నికలపై మీడియా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు. పెద్దపల్లి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పరిశీలకుడిని ఎమ్మెల్యే విజయరమణ రావు మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు డాక్టర్ జయకుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్‌లో జరుగుతున్న డిసిసి ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్నాయని తెలిపారు. పార్టీ బలోపేతం దిశగా గ్రామ స్థాయి నుండి సక్రమ నాయకత్వం ఏర్పడేందుకు ఈ ప్రక్రియ దోహదం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంలో అమలవుతున్న పథకాలు ప్రజల విశ్వాసాన్ని పెంచుతున్నాయని అభిప్రాయపడ్డారు. డిసిసి ఎన్నికల కోసం అభిప్రాయ సేకరణ పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవర్గాలతో పాటు ధర్మారం గ్రామంలో కూడా జరుగుతుందని వివరించారు. ప్రతి కార్యకర్త స్వేచ్ఛగా పోటీ చేయవచ్చని, అభిప్రాయ సేకరణ అనంతరం అభ్యర్థుల తుది ఎంపిక జరుగుతుందని తెలిపారు. డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తులు ఈ నెల 22 వరకు స్వీకరించనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని తెలిపారు. అయితే కేంద్రం ఇప్పటివరకు ఆ బిల్లును ఆమోదించక పోవడం విచారకరమని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ నాయకులు నరేంద్ర మోడీని నిలదీయాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా డిసిసి ఏర్పాటు పూర్తిగా పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతుందని తెలిపారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పునర్జీవం లభించిందని, ఆ ఉత్సాహాన్ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నేషనల్ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్, టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ జనరల్ సెక్రటరీ కాశీపాక రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గందు సంజీవ్, మండల పార్టీ అధ్యక్షులు కాడర్ల శ్రీనివాస్, చిలుక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సదయ్య, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, వేగోలపు అబ్బయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దారులు వేరైనప్పుడు చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్ముకోలేము

## - కేసీఆర్ ఫోటో లేకుండానే తెలంగాణ జాగృతి పునఃప్రారంభ యాత్ర

## - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు







హైదరాబాద్ అక్టోబర్ 15 (ఆకాంక్ష) : "నేను చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్ముకునే ఆలోచన ఎప్పుడూ పెట్టుకోలేదు. ఆ చెట్టు నీడలో ఉన్నంత వరకు ఆ చెట్టును రక్షించడానికి, దాన్ని దుర్మార్గుల నుంచి కాపాడటానికి ప్రయత్నం చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. "నా గురువు, నా తండ్రి, నా నాయకుడు అయిన కేసీఆర్ లేకుండా తెలంగాణ రావడం అసాధ్యం. ఆయన లాంటి ఉద్యమ నాయకుడు లేకుంటే ఈ రాష్ట్రం అసంభవం అని అన్నారు. అలాగే పార్టీ వ్యవహారాలపై, తన వ్యక్తిగత నిర్ణయాలపై స్పష్టత నిచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... నన్ను ఆ పార్టీ నుండి సస్పెండ్ చేసినా, తెలంగాణ కోసం నా ప్రయాణం ఆగదు. నేను తెలంగాణ ప్రజల మధ్యకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని, జాగృతి సంస్థను మరింత బలపరచాలని నిర్ణయించుకున్నాను. తెలంగాణ జాగృతి అంటే కేవలం సంస్థ కాదు. తెలంగాణ స్ఫూర్తి, సాంస్కృతిక చైతన్యం ప్రతీక అని పేర్కొన్నారు.నేను జాగృతి కార్యక్రమాల్లో ఎప్పుడూ కేసీఆర్ ఫోటో పెట్టలేదు. ఆయన ఉద్యమ నాయకుడు అయినా సరే, జాగృతి ఒక సామాజిక సంస్థ, రాజకీయ వేదిక కాదు. నేను టీఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసినప్పుడు మాత్రమే ఆయన ఫోటో ఉపయోగించాను. కానీ ఇప్పుడు నైతికంగా అది సరైంది కాదు. ఎందుకంటే ఇప్పుడు దారులు వేరయ్యాయని స్పష్టం చేశారు.కాని ఇప్పుడు నేను నా నైతిక విలువలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాను. కాబట్టి కేసీఆర్ ఫోటో లేకుండా జాగృతి కార్యక్రమాలను కొనసాగించడం నైతికంగా సరైనదే అని వివరించారు.నేను తెలంగాణ కడుపున పుట్టాను అనేది నా అదృష్టం. కేసీఆర్ నా తండ్రి కావడం నా జీవితంలో గొప్ప వరం. కానీ దారులు వేరైనప్పుడు ఆయన పేరు చెప్పుకొని నా ప్రయాణం కొనసాగించడం నైతికంగా తగదు. అందుకే ఆయన ఫోటో లేకుండా ముందుకు వెళ్తున్నాను అని కవిత స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కవిత త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా "తెలంగాణ జాగృతి యాత్ర"ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని, యువతలో తెలంగాణ ఆత్మను మళ్లీ రగిలించడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా "కేసీఆర్ ఫోటో లేకుండా యాత్ర" అంశం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. తెలంగాణ జాగృతి తిరిగి రాజకీయ చైతన్య వేదికగా మారుతుందా? లేక సామాజిక ఉద్యమ సంస్థగానే కొనసాగుతుందా? అనే ప్రశ్నలకు సమాధానంగా రాష్ట్ర వ్యాప్తంగా కవిత యాత్రను అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఉపాధ్యాయుడు కంది రవీందర్ రెడ్డికి డాక్టర్ కలామ్స్ స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు

## - తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు ప్రదానం




గోదావరిఖని,అక్టోబర్ 15 (ఆకాంక్ష) : మాజీ రాష్ట్రపతి, ప్రజ్ఞావంతుడైన శాస్త్రవేత్త డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా "లీడ్ ఇండియా ఫౌండేషన్'' ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రాంగణంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని గీతాంజలి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి "డాక్టర్ కలామ్స్ స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు %-% 2025"ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ అవార్డు ఉపాధ్యాయ వృత్తిలో ఆయన చూపిన కృషి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి చేసిన అంకితభావం, సాంకేతిక ఆధారిత బోధనలో ఆయన చేసిన నూతన ఆవిష్కరణలను గుర్తించి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా లీడ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్ ఆచార్య, జీ.ఎస్.ఎన్.రెడ్డి, తెలంగాణ ట్రస్మ ప్రెసిడెంట్ అభినందనలు తెలిపారు. రవీందర్ రెడ్డి ఈ ఘనత సాధించడంతో గోదావరిఖని విద్యావర్గం, పాఠశాల ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.విద్యకు అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థులలో డాక్టర్ కలాం చూపిన విజన్ "డ్రీమ్ బిగ్ %-% వర్క్ హార్డ్" స్ఫూర్తిని నింపుతున్న రవీందర్ రెడ్డి అందుకున్న ఈ పురస్కారం స్థానికంగా గౌరవప్రదంగా నిలిచింది.

# రోడ్డు ప్రమాదంలో వాహనదారునికి ఆరునెలల జైలు శిక్ష

జనగాం, రఘునాథపల్లి క్రైం అక్టోబర్ 15 (ఆకాంక్ష న్యూస్) : రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఎర్రగడ్డ వద్ద 7-12-2020 రోజున లకావత్ శంకర్ అతని తండ్రి లకావత్ చంద్రుతో కలసి మోటార్ సైకిల్ పై మలకపేట గ్రామం నుండి రఘునాథపల్లికి వస్తున్న క్రమంలో ఎర్రగడ్డ వద్ద మంగలిబండతండకు చెందిన భూక్య జగన్ తండ్రి పేరు ఐల టీవీఎస్ ఎక్సెల్ తో అతివేగంగా వచ్చి మోటార్ సైకిల్ ను ఢీకొట్టడం జరిగింది. మోటార్ సైకిల్ పై వెనకాల కూర్చున్న లకావత్ చంద్రుకు తీవ్ర గాయాలు కాగా, జనగామ ఏరియా హాస్పిటల్ కు తరలించి చికిత్స చేస్తుండగా లకావత్ చంద్రు చనిపోయాడు. లకావత్ శంకర్ ఫిర్యాదు మేరకు అప్పటి రఘునాథపల్లి ఎస్ హెచ్ ఓ కందుల అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం నిందితుడు భూక్య జగన్ పై కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయగా ప్రస్తుత రఘునాథపల్లి ఎస్ హెచ్ ఓ డి. నరేష్ యాదవ్ మరియు కోర్టు కానిస్టేబుల్ బొట్టు వెంకటేష్,ప్రాసెస్ కానిస్టేబుల్ సాయికృష్ణలు సాక్ష్యులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టగా ఫిర్యాది తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ బలమైన వాదనలు వినిపించగా, జనగామ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి శశి నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష మరియు 3 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

## - 48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము, బోనస్ జమ..

## - 8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం...

## - ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి...

## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్




పెద్దపల్లి,అక్టోబర్ 15(ఆకాంక్ష) : స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానాకాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు.గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. గతంలో దురదృష్టవశాత్తు కొనుగోలు కేంద్రం వద్ద ఒక రైతు మరణించారని అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల ఆసక్తి దృష్ట్యా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో అవసరమైతే మిల్లర్లకు కొంత మినహాయింపు ఇవ్వాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు, బోనస్ 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ...గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన పంట కొనుగోలు కంటే అదనంగా, పంజాబ్ ,హర్యానా వంటి రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు.2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కోనుగోలు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని , సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడిగా ఒక అవకాశం ఇవ్వండి

## గుండేటి ఐలయ్య యాదవ్



ఓదెల,అక్టోబర్ 15 (ఆకాంక్ష) : ఉద్యమకారుడిగా నాకు ఒక అవకాశం ఇవ్వండి. కాంగ్రెస్ పార్టీని మరొకసారి అధికారంలోకి తేవడానికి బీసీ బిడ్డగా, యాదవుల ముద్దుబిడ్డగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్‌లో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ తమిళనాడు మాజీ ఎంపీ డాక్టర్ జయకుమార్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. పెద్దపల్లి శాసన సభ్యులు, బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ చింతకుంట విజయ రామాణరావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి పేర్ల పరిశీలన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవడం మనందరి బాధ్యత. ఉద్యమ సమయంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా వెనుదిరిగి చూడలేదు. ఆ ఆత్మతోనే కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నాం. ఓదెల మండలం నుండి నాకు అవకాశం లభిస్తే రాత్రింబవళ్లు కష్టపడి, మారుమూల గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తాను అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రామాణరావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నమ్మకాన్ని వమ్ము చేయను. ఒక ఉద్యమకారుడిగా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవ చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఓదెల మండల కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, యాదవ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సమయంలో ఐలయ్య యాదవ్‌కు పార్టీ శ్రేణులు ఘనంగా అభినందనలు తెలిపారు.

# ఓదెలలో మాదకద్రవ్యాల వినియోగ నష్టాలపై అవగాహన కార్యక్రమం

## - డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వాములం కావాలి...ఎఫ్.ఆర్.ఓ. స్వర్ణలత పిలుపు...






ఓదెల అక్టోబర్ 15 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో మాదకద్రవ్యాల వినియోగ నష్టాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓ. స్వర్ణలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ అనే సామాజిక వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత, ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలని సూచించారు. అనంతరం స్వర్ణలత మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగం ఒక్కరి జీవితాన్నే కాదు, కుటుంబాలను, సమాజాన్ని సైతం దెబ్బతీస్తుంది. విద్యార్థులు తప్పు మార్గంలో నడవకుండా పాఠశాల స్థాయిలోనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అవగాహనలో భాగంగా ఒక ప్రత్యేక ప్రచార వాహనాన్ని ప్రారంభించి, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఇద్దరు కళాకారులు సాంస్కృతిక రూపంలో నృత్యాలు, పాటల ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేశారు. 'డ్రగ్స్ నో %-% లైఫ్ యెస్' వంటి నినాదాలతో స్లోగన్లు వినిపించడంతో అక్కడి వాతావరణం సందేశాత్మకంగా మారింది.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ సిబ్బంది, స్థానిక విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గడపగడపకు కాంగ్రెస్ బాకీ కార్డులు తీసుకెళ్లాలి



సంగెం మండలం,అక్టోబర్ 15,(ఆకాంక్ష న్యూస్):కాంగ్రెస్ 22 నెలల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ఎన్నికలలో ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డులు తీసుకెళ్లాలని సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి అన్నారు. సంగెం మండలం బాలనాయక్ తండా, నల్లబెల్లి, ముమ్మిడివరం, మొండ్రాయి, పల్లార్ గూడ, వీఆర్ఎన్ తండా, పోచమ్మ తండా, కృష్ణానగర్, చింతలపల్లి, సంగెం గ్రామాలలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పసునూరి సారంగపాణి మాట్లాడుతూ వరి పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులు కరెంటు కష్టాలు, యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారని విమర్శించారు. రైతు కూలీలకు (ఉపాధి హామీ) సంవత్సరానికి 12000 హామీ, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 హామీ ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధులకు 4000, కి15డీవీ 6000, ప్రతి మహిళలకు 2500, నిరుద్యోగ భృతి హామీలు నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, సమన్వయ కమిటీ సభ్యులు పులుగు సాగర్ రెడ్డి, సుతారి బాలకృష్ణ, పూజారి గోవర్ధన్ గౌడ్, ఉండీలా రాజు, మెరుగు వీరేశం, మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కారుణ్య నియమకాలపై కుట్ర...

## - కార్పొరేట్ మెడికల్ బోర్డు నిలిపివేతపై టీబీజీకేఎస్ ఆగ్రహం




గోదావరిఖని,అక్టోబర్ 15 (ఆకాంక్ష) :సింగరేణి కార్మికుల కారుణ్య నియమకాలపై కుట్ర జరుగుతోందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా అమలైన కారుణ్య నియమకాలు ద్వారా 19 వేల మందికి పైగా ఆధారితులకు ఉద్యోగాలు లభించగా ఇప్పుడు అదే నియమకాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఏఐటియుసి, ఐఎన్‌టియుసి వంటి జాతీయ కార్మిక సంఘాలు నారా చంద్రబాబు నాయుడుతో చేతులు కలిపి అప్పట్లో డిపెండెంట్ ఉద్యోగాలను పోగొట్టినట్లు గుర్తుచేస్తూ, ఇప్పుడు కూడా ఇలాంటి కుట్రే జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణ నిలిపివేయడం ఆ కుట్రలో భాగమని రాజిరెడ్డి తెలిపారు.ఇప్పటికే ఇంటర్వ్యూలు, మెడికల్ పరీక్షలు పూర్తి చేసుకున్న సుమారు 400 మంది డిపెండెంట్‌లను సంబంధిత వీటీసీలకు పంపడం లేదని ఆయన వివరించారు. అలాగే, మెడికల్ అన్‌ఫిట్‌గా తేలిన కార్మికుల పిల్లల పేర్లు రిమూవ్ చేసినా కూడా వారికి ఇంటర్వ్యూలు ఇవ్వడం లేదని రాజిరెడ్డి విమర్శించారు.ప్రతీ నెలా మెడికల్ బోర్డు నిర్వహించాలి. మెడికల్ అన్‌ఫిట్ అయ్యి ఉద్యోగాల కోసం వేచి ఉన్న వారందరికీ ఒకేసారి ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలి. విజిలెన్స్ పేరుతో ఆపేసిన ఫైళ్లను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమస్యను పరిష్కరించకపోతే, సింగరేణి కార్మికులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మిర్యాల రాజిరెడ్డి హెచ్చరించారు. సింగరేణి కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనగా, కారుణ్య నియామకాల అంశంపై సంస్థ యాజమాన్యం వైఖరిపై విస్తృత చర్చ జరుగుతోంది.

# విప్లవ ప్రస్థానానికి.. విరామం ప్రకటిస్తున్న మావోయిస్టు అగ్ర నేతలు

**-మావోయిస్టు ఉద్యమానికి వరుస దెబ్బలు...**

**- తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న రేపు ఛత్తీస్‌గఢ్ సీఎం ముందు లొంగబాటు...**

**- మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగిపోవడంతో ఊపందుకున్న సమర్పణల జోరు...**







ప్రత్యేక ప్రతినిధి(ఆకాంక్ష ) : ఒకప్పుడు ఎర్ర జెండాలతో భయాన్ని ప్రేరేపించిన అరణ్యాలు, ఇప్పుడు పచ్చని అభివృద్ధి చిహ్నాలుగా మారుతున్నాయి. వరుస లాగుబాటులు ఆ దిశలోని పెద్ద సంకేతమని చెప్పవచ్చు. తెలంగాణ అరణ్యాల్లో శాంతి స్వరాలు మెల్లగా మారుమ్రోగుతున్నాయి. ఇది కొత్త ఆరంభానికి సంకేతం...వారిని ప్రభుత్వం శాంతియుత జీవితం వైపుకు మళ్లించడం, అరణ్యాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కీలకంగా మారింది. లొంగిపోయిన మావోయిస్టుల చేతిలోని తుపాకీలు ప్రభుత్వ భద్రతా బలగాల ముందు సమర్పించబడుతున్నాయి. వారి నినాదాలు “రక్తపాతం కాదు, శాంతి కోసం” అని ఉండటం, పాత విధానాల నుంచి మార్పు చెందిన సంకేతం అని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.తెలంగాణ మరియు ఛత్తీస్‌గఢ్ అరణ్యాలకేంద్రంలో దశాబ్దాలుగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం ఇప్పటి వరకు చట్టబద్ధమైన భద్రతా దృష్టికోణం, ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, స్థానిక ప్రజల సహకారం కారణంగా ఒక ప్రత్యేక దశకు చేరింది. ఒకప్పుడు ఎర్ర జెండాలతో, భయభీతితో భద్రతా బలగాలను ఎదుర్కొన్న మావోయిస్టులు, ఇప్పుడు సాధారణ జీవితం, శాంతి దిశలో అడుగులు వేస్తున్నారు.ఈ క్రమంలోనే మావోయిస్టు ఉద్యమానికి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగలనుంది. ఎర్రదళాలకు గత కొన్ని వారాలుగా వరుస షాక్‌లు తగులుతుండగా, తాజాగా మరో అగ్రనేత లొంగిపోనున్నట్లు సమాచారం లభించింది. తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న రేపు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ముందు అధికారికంగా లొంగిపోనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలను సమన్వయం చేస్తూ సుదీర్ఘకాలం పాటు కీలకపాత్ర పోషించిన ఆశన్న, గత కొన్ని నెలలుగా పార్టీ తీరుపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర కమిటీ ఆదేశాలు, గ్రౌండ్ రియాలిటీ మధ్య విస్తరిస్తున్న అంతరం, మావోయిస్టు నాయకత్వం లోపించిన వ్యూహం కారణంగా ఆయన లొంగిపోనే నిర్ణయం తీసుకున్నారని పోలీసులు భావిస్తున్నారు.ఆశన్నతో పాటు దాదాపు 70 మంది మావోయిస్టులు కూడా ఆయుధాలు వీడి లొంగబాటుకు సిద్ధమవుతున్నారు. వీరిలో ఎక్కువ మంది ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, బీజాపూర్, నారాయణపూర్ ప్రాంతాలకు చెందినవారుగా సమాచారం. ఇదే సమయంలో, ఇప్పటికే మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు మహారాష్ట్రలో గడ్చిరోలి పోలీసుల ముందు నిన్న అధికారికంగా లొంగిపోయిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మొత్తం 61 మంది మావోయిస్టులు తమ చేతిలో ఉన్న 54 ఆయుధాలను సమర్పించి ప్రధాన ప్రవాహంలో చేరారు. ఈ లొంగుబాటు కార్యక్రమాన్ని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ప్రకటించడం విశేషం. మల్లోజుల గత కొన్ని రోజులుగా ప్రభుత్వానికి పంపిన లేఖలలో మావోయిస్టు సిద్ధాంతం పాతబడి పోయిందని, యువతకు భవిష్యత్ లేదు అని వ్యాఖ్యానించినట్లు సమాచారం. దాంతోపాటు సమాజంలో తిరిగి చేర్చుకోవాలని, శాంతి మార్గంలో కొనసాగాలని తన నిర్ణయాన్ని స్పష్టంగా పేర్కొన్నాడు.మల్లోజుల లొంగుబాటు తరువాతే ఆశన్నతో పాటు మరి కొంతమంది అగ్రనేతలు కూడా సమర్పణకు సిద్ధమయ్యారని గూఢచార సంస్థలు వెల్లడించాయి.ఈ పరిణామాలు మావోయిస్టు పార్టీ అంతర్గతంగా పెద్ద కలకలం రేపాయి.ప్రభుత్వం ఇప్పటికే లొంగిపోయే మావోయిస్టులకు పునరావాస పథకాలతో పాటు ఆర్థిక సాయం, భద్రతా హామీలు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. అంతేకాకుండా, మావోయిస్టుల లొంగుబాటును ప్రోత్సహించేందుకు పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు.విశ్లేషకుల ప్రకారం, మావోయిస్టు ఉద్యమం తన శక్తిని కోల్పోతూ శాంతి చర్చల దిశగా మళ్లడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. వరుస లొంగుబాట్లతో అడవుల్లోని మావోయిస్టు బేస్‌క్యాంపులు బలహీనమవుతున్నాయని, సమీప భవిష్యత్తులో మిగిలిన అగ్రనేతలు కూడా లొంగిపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టు ఉద్యమం గత మూడు దశాబ్దాలుగా చూడని అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆశన్న, మల్లోజుల వంటి అగ్రనేతల లొంగుబాటు మావోయిస్టు నిరమ్మూలన యత్నాలకు పెద్ద ఊతమని అధికార వర్గాలు వ్యాఖ్యానించాయి.శాంతి మార్గమే శాశ్వత మార్గం” అంటూ ప్రభుత్వ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు పునరుద్ఘాటిస్తున్నారు.





# జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఉద్యోగుల నిరసన

జనగాం, అక్టోబర్ 15 (ఆకాంక్ష న్యూస్) : జనగాం జిల్లారిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాదన కమిటీ ఆధ్వర్యంలో జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బి . లక్ష్మయ్య మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.18 నెలల నుండి బకాయిలు చెల్లించకుండా జాప్యం చేయడం వల్ల రాష్ట్రం లో రిటైర్మెంట్ అయిన ఉద్యోగఉపాధ్యాయలు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని బకాయిలు చెల్లించకపోవడంతో పిల్లల పెండ్లి చేయలేక ఇల్లు కట్టుకోలేక,చేసిన అప్పులు తీర్చలేక బ్యాంకు ఈఏంఐలు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురవుతూ ఆరోగ్యాన్ని బాగుచేసుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నాము,బకాయిలు రాక రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 26 మంది పెన్షన్ దారులు కృంగి పోయి అప్పులు బాదలు బరించలేక చనిపోవడం జరిగింది అన్నారు. గౌరవ అధ్యక్షుడు మిరియాల రమేష్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఇంద్ర సేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాభాదను మానవతాదృక్పధంతో ఆలోచించి బకాయిలను వెంటనే చెల్లించి మాకుటుంబాలను ఆదుకోవాలి అని అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించడం జరిగింది అన్నారు.టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ ,హరిబాబు, టిఎస్ జిఆర్ఈఏ ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే బకాయిలను చెల్లించి పెన్షన్ దారుల చావులను ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, రామచంద్రం, కుర్రంల యాదగిరి చలపతి రెడ్డి, డివిఎల్ఎన్ మూర్తి, శ్రీనివాస్, రాములు, కృష్ణమూర్తి,50 మంది పెన్షన్ దారులు సంఘీభావం తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్, 15 (ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి మండలం గల వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. తీగరం , వల్మిడి గ్రామాలతోపాటు తొర్రూర్( జె) గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర (%వీూా%) ప్రకారం ఈ కొనుగోలు కేంద్రాల్లో %ూా% గ్రేడ్ వరికి క్వింటాల్‌కు ?2389, అలాగే సాధారణ రకం (%జ% గ్రేడ్) వరికి ?2369 చొప్పున చెల్లింపు జరగనున్నదని వివరించారు. రైతులు ఎలాంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే సూచించారు. పంట సేకరణలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రైతుకూ సమయానికి చెల్లింపులు జరిగేలా వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ సీజన్‌లో రైతులు పంట నాణ్యతపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్, అక్టోబరు 14 : రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారు లతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైన పని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారిం చేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించ కుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్‌ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

# గురువారం తెలంగాణ కేబినెట్ కీలక భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 15 (ఆకాంక్ష న్యూస్): సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం. రైతు భరోసా స్కీమ్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం. మైనింగ్ నూతన పాలసీకి ఆమోదం తెలుపనున్న కేబినెట్ హామ్ రోడ్లు, మెట్రో రైల్వే ఫేజ్ టూ టెండర్లపై కీలక నిర్ణయం తీసుకోనున్న కేబినెట్ స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్లు, ఎన్నికల ప్రణాళికలపై ప్రధానంగా సమీక్ష.

# ఆరోగ్యం

## గుడ్లు ఉడకబెట్టిన నీటిని పడేస్తున్నారా?

### ఈ ప్రయోజనాలు తెలుసుకుంటే జీవితంలో పడేయరు



మనమందరం ఉడకబెట్టిన గుడ్లను తింటూ ఉంటాము. గుడ్డును ఉడకబెట్టడానికి నీళ్లు పోసి, అందులో కొంచెం ఉప్పు వేసి ఉడకబెడతాము. గుడ్లు ఉడికిన తరువాత ఆ నీళ్లను పారేస్తుంటాము. అయితే గుడ్లను ఉడకబెట్టడానికి వినియోగించే నీటితో అనేక ఉపయోగాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వాటిలో చాలా శక్తి ఉంటుందట. గుడ్డులోని చాలా పోషకాలు బయటికి వచ్చి ఆ కలుస్తాయట. ఇంతకీ గుడ్డు ఉడికించిన నీటితో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి? వాటిని ఏ విధంగా వినియోగించుకోవచ్చు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మొక్కల కోసం గుడ్లను ఉడకబెట్టినప్పుడు అందులోని కొన్ని పోషకాలు పెంకు ద్వారా బయటికి వచ్చి నీటిలో కలుస్తాయి. ముఖ్యంగా ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కలిగిన పోషకాలు నీటిలో కలిసిపోతాయి. కాబట్టి ఆ నీళ్లను మొక్కలకు పోస్తే, మొక్కలకు సరైన మోతాదులో పోషకాలు అందుతాయి. మొక్కలు వేపుగా, బలంగా పెరిగేందుకు ఉపయోగపడుతుంది. అలాగే మొక్క పచ్చగా ఉండేందుకు సహాయపడతాయి.

జుట్టు అందం కోసం చాలా మందికి జుట్టు రాలే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువ అవుతుంది. దానిని పరిష్కరించుకోవడానికి చాలా మంది నానారకాల టిప్స్ ఫాలో అవుతుంటారు. అయితే గుడ్లు ఉడకబెట్టిన నీటితో జుట్టును శుభ్రం చేసుకోవడం వలన.. జుట్టు కుదుళ్ళు బలపడతాయి. దీనివల్ల జుట్టు రాలడం ఆగిపోతుంది. దీంతో పాటు చుండ్రు కూడా తగ్గిపోతుంది. వెంట్రుకలు ఆరోగ్యంగా తయారవుతాయి. మిలమిలా మెరిసిపోతాయి.

గ్రీజు వదిలించుకోవడానికి సాధారణంగా ప్రతి ఒక్కరి ఇంట్లో గ్రీజ్, దుమ్ము, ధూళి పెద్ద చిరాకును తెప్పిస్తాయి. అయితే గుడ్లు ఉడకబెట్టిన నీళ్లు వాటిని పోగొట్టడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. గుడ్లు ఉడకబెట్టిన నీటిలో ఆల్కలైన్ స్వభావం ఉంటుంది. ఇవి పట్టుకున్న జిడ్డును వదిలించుకోవడానికి ఉపయోగపడతాయి. వీటిని వినియోగించి వంటగది ప్లాట్‌ఫాం, స్టవ్, డిష్ వాషర్ వంటివి క్లీన్ చేసుకోవచ్చు. ఇవి వాటికి అంటుకున్న జిడ్డు మురికి తొలగించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడతాయి. ఈసారి మీరు గుడ్లు ఉడకబెట్టినప్పుడు ఆ నీటిని పడేసే ముందు ఓసారి ఇలా ట్రై చేయండి. కచ్చితంగా మీకు ఉపయోగం ఉంటుంది.

## ఎగ్ పచ్చడి..



కోడిగుడ్డు అంటే ఇష్టపడనివాళ్లు ఎవరూ ఉండరనే చెప్పొచ్చు. చాలామంది ప్రతిరోజూ తమ ఆహారంలో కోడిగుడ్డుని చేర్చుకుంటారు. రోజూ 1 కోడిగుడ్డు తింటే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు కూడా చెప్తుంటారు. కోడిగుడ్డుతో రకరకాల వంటకాలు కూడా చేస్తుంటారు. ఆమ్లెట్?,బుర్జీ,పులుసు, ఫ్రై,పొరటు జీ వంటివి ఎన్నో చేస్తుంటారు. అయితే కోడిగుడ్డు పచ్చడి మాత్రం ఎక్కువ మంది ట్రై చేసి ఉండరు. కోడిగుడ్డు నిల్వ పచ్చడి చాలా టేస్టీగా ఉంటుంది. వేడివేడి అన్నంలో కలుపుకొని తింటే ఆహా అని తీరాల్సిందే. ఇంట్లో చాలా ఈజీగా దీనిని ప్రిపేర్ చేసుకోవచ్చు. నెల రోజులకు పైగా నిల్వ ఉండే కోడిగుడ్డు పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఎగ్ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు –ఆవ పిండి –మెంతి పొడి –కోడి గుడ్లు –పసుపు –గరం మసాలా –నిమ్మరసం –అల్లం వెల్లుల్లి పేస్ట్ –ధనియాల పొడి –ఉప్పు –కారం –పెప్పర్ పౌడర్ –ఆయిల్ –కరివేపాకు ఎగ్ పచ్చడి తయారీ విధానం –ముందుగా స్టవ్ ఆన్ చేసి దానిమీద కుక్కర్ పెట్టి అందులో కొంచెం నీళ్లు పోసి వేడి చేసుకోండి. –ఇప్పుడు ఓ బౌల్ తీసుకొని అందులో 7 కోడిగుడ్లు కొట్టి అందులోనే 1 స్పూన్ పెప్పర్ పౌడర్, 1 స్పూన్ ఉప్పు వేసి బాగా కలుపుకోండి. –ఇప్పుడు ఇంకో చిన్న బౌల్ తీసుకొని అందులో కొంచెం ఆయిల్ రాసి అందులో ఈ కొడిగుడ్డు మిశ్రమాన్ని పోయండి. స్టవ్ మీద ఉన్న కుక్కర్ లో ఓ స్టాండ్ పెట్టి దానిమీద ఈ బౌల్ ని అలాగే పెట్టి మూత పెట్టేసి తక్కువ మంట మీద 15 నిమిషాలు అలా ఉంచండి. –తర్వాత స్టవ్ మీద ఓ బాండీ పెట్టి అందులో 1 కప్పు ఆయిల్ పోసి నూనె వేడెక్కిన తర్వాత అందులో 2 స్పూన్ల అల్లం వెల్లుల్లి పేస్ట్,పావు స్పూన్ మెంతి పౌడర్, 2 స్పూన్ల ఆవ పొడి,1 స్పూన్ గరం మసాలా, 1 స్పూన్ ధనియాల పొడి,అర స్పూన్ పసుపు వేసి బాగా ఫ్రై చేసుకోవాలి. –కొంచెం ఫ్రై అయిన తర్వాత అందులో కొంచెం కరివేపాకు, 3 స్పూన్ల కారం, 1 స్పూన్ ఉప్పు వేసి బాగా కలుపుకోండి. బాగా ఫ్రై చేసుకున్న తర్వాత ఇదంతా ఓ బౌల్ కి తీసుకొని పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు కుక్కర్ మూత తీసి చూడండి. కోడిగుడ్డు మిశ్రమం ఆమ్లెట్ లా అయి ఉంటే దానిని బయటకు తీసి ఓ ప్లేట్ పై వేసి చిన్న చిన్న ముక్కలుగా లేదా మీకు నచ్చిన సైజ్ లో ముక్కలుగా కట్ చేసుకోండి. –తర్వాత స్టవ్ మీద ఓ బాండీ పెట్టి అందులో 3 స్పూన్ల ఆయిల్ పోసి వేడి చేసుకోండి. ఆయిల్ వేడెక్కిన తర్వాత కట్ చేసి ఉంచిన ఆమ్లెట్ ముక్కలను ఇందులో వేసి మంటను లో ఫ్లేమ్ లో పెట్టి డీప్ ఫ్రై చేసుకోండి.




ఆమ్లెట్ ముక్కలు బంగారు గోధుమ రంగులోకి వచ్చిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి ఈ ముక్కలను ఓ బౌల్ లో వేసి దీనిమీద ముందుగా రెడీ చేసి బౌల్ లో పక్కనపెట్టి ఉంచిన గ్రేవీ మిశ్రమాన్ని వేసి కలుపుకోండి. అందులో ఫ్రై చేయగా మిగిలిన ఆయిల్ ని కూడా ఈబౌల్ లోని వేసి మొత్తంగా బాగా కలపండి. –తర్వాత అందులోనే అరకప్పు నిమ్మరసం పోసి కలిపితే కోడిగుడ్డు నిల్వ పచ్చడి రెడీ. ఈ పచ్చడి నెల రోజులకు పైనే నిల్వ ఉంటుంది.

## చిటికెలో కరకరలాడే ఆలూ ఫ్రై



పిల్లలకు ఆలూతో చేసిన ఏ వంటకమైన చాలా నచ్చుతుంది. వారు ఆ వంటకాన్ని ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. అంత ఇష్టంగా తినే ఆలూ వంటకాల్లో ఆలూ ఫ్రై కూడా ఒకటి. ఒక్కసారి పిల్లలకు ఇది చేసి పెడితే లొట్టలేసుకుని మరీ తింటారు. ఒక్క ముక్క కూడా మిగల్చరు. కానీ చాలా మంది తల్లులకు దీనిని ఎలా చేసుకోవాలో తెలియదు. దానికి ఎలాంటి పదార్థాలు వినియోగించాలో కూడా అర్థం కాదు. అందుకే ఈ స్టోరీలో మేము ఆలూ ఫ్రై ఎలా చేసుకోవాలనేది పాయింట్ టు పాయింట్ వివరించాము. ఈ స్టోరీని పూర్తిగా చదివి ఆలూ ఫ్రై చేసుకోండి.

ఆలూ ఫ్రై తయారీకి కావాల్సిన పదార్థాలు బంగాళాదుంపలు – 4–5 ఎండు మిర్చి – 6 వెల్లుల్లి రెబ్బలు – 2–3 ఉల్లిపాయ – 1 కారం పొడి – 1/2 టీస్పూన్ కొత్తిమీర ఉప్పు – రుచికి తగినంత నూనె – వేయించుకోవడానికి తగినంత. ఆలూ ఫ్రై తయారీ విధానం బంగాళాదుంపలు శుభ్రంగా కడిగి, తొక్కలు తీసి చిన్న చిన్న ముక్కలుగా కోసి, నీటిలో కొద్ది సేపు నానబెట్టి, తరువాత నీరు పోసి తుడుచుకోవాలి. ఇలా చేయడం వల్ల బంగాళాదుంపలు కారకరలాడుతాయి. ఇప్పుడు ఒక కడాయి తీసుకొని అందులో ఫ్రై చేయడానికి సరిపడా నూనె పోసుకోవాలి. ఆ తరువాత అందులో బంగాళా దుంపలు వేసుకొని ఫ్రై చేసుకోవాలి. బంగాళా దుంపలు లేత బంగారు రంగులోకి మారే వరకు ఫ్రై చేసుకోవాలి. ఆ తరువాత బంగాళదుంపలను తీసుకొని ఓ గిన్నెలోకి వేసుకోవాలి. ఆ తరువాత అదే కడాయిలో కొద్దిగా నూనె వేసి అందులో వెల్లుల్లి రెబ్బలు, ఉల్లిపాయ ముక్కలను వేసి వేగించాలి. ఉల్లిపాయలు బంగారు రంగులోకి మారిన తర్వాత కారం పొడి, కొత్తిమీర, ఉప్పు వేసి బాగా కలపాలి. కావాలనుకుంటే కొంచెం మసాలా, ధనియాల పొడి కూడా వేసుకోవచ్చు. ఇది అదనపు రుచిని జోడిస్తాయి. కానీ పిల్లలు మసాలాలు ఇష్టపడరు కాబట్టి వేసుకోవడం వేసుకోకపోవడం మీ ఇష్టం. ఆ తరువాత ఆ ఫ్రైని ఒక బాక్సులో పెట్టి పిల్లకు ఇస్తే ఎంతో ఇష్టంగా తినేస్తారు.

## చిక్కుడుకాయ నిల్వ పచ్చడి..



చిక్కుడుకాయలతో చేసే కూరలు చాలా టేస్టీగా ఉంటాయన్న విషయం మనకు తెలిసిందే. అయితే చిక్కుడుకాయతో చేసే నిల్వ పచ్చడి ఎప్పుడైనా తిన్నారా? లేదు అంటే ఓ సారి ఖచ్చితంగా టేస్ట్ చేసి తీరాల్సిందే. పచ్చడి చేసుకోవడానికి వీలుగా ఉండే కూరగాయల్లో చిక్కుడుకాయలు కూడా ఒకటి. చిక్కుడుకాయలతో నిల్వ పచ్చడిని తయారు చేయడం చాలా సులభం. సరిగ్గా చేయాలే కానీ ఈ పచ్చడి ఆవకాయ కంటే చాలా రుచిగా ఉంటుంది. చిక్కుడుకాయలతో నిల్వ పచ్చడిని ఎలా తయారు చేసుకోవాలో,దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏవో ఇప్పుడు చూద్దాం.

చిక్కుడుకాయ నిల్వ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు –మెంతులు –ఆవాలు –చిక్కుడుకాయ –జీలకర్ర –ఎండుమిర్చి –కరివేపాకు –చింతపండు –ఆయిల్ –వెల్లుల్లి –కారం –ఉప్పు –పసుపు చిక్కుడుకాయ నిల్వ పచ్చడి తయారీవిధానం –స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ల ఆవాలు, 1 టేబుల్ స్పూన్ మెంతులు వేసి లో ఫ్లేమ్ మీద మంచి వాసన వచ్చేవరకు వేయించి తర్వాత వీటిని మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిలా గ్రైండ్ చేసుకోండి. –తర్వాత శుభ్రంగా కడిగిన విత్తనాలు లావుగా ఉండే అరకేజీ చిక్కుడకాయలను పొడిగుడ్డతో తడి లేకుండా తుడిచి కొద్దిసేపు ఫ్యాన్ కింద ఆరబెట్టండి. –ఇప్పుడు చిక్కుడుకాయల రెండువైపులా ఉండే నారను తీసేసి వాటిని ఓ బౌల్ లోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. –తర్వాత ఒక గిన్నెలో 125 గ్రాముల చింతపండు,1 కప్పు బాగా మరిగించిన నీళ్లను పోసి నానబెట్టుకోండి.

–ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి 250 గ్రాముల నూనె పోసి అది కొంచెం వేడెక్కాక అందులో క్లీన్ చేసి పెట్టుకున్న చిక్కుడుకాయలను వేసి మీడియం ఫ్లేమ్ మీద వేయించండి. ముక్కలు 30 శాతం దాకా ఉడికితే చాలు వాటిని తీసి ఓ బౌల్ లో వేసి పక్కనపెట్టండి. –ఇప్పుడు అదే పాన్ లో రెండు టీ స్పూన్ల ఆవాలు, 1 టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ మెంతులు,6 ఎండుమిర్చి, కొద్దిగా కరివేపాకు వేసి తాళింపును కొంచెం ఫ్రై చేసిన తర్వాత ఇందులో 40 గ్రాముల తొక్క తీసిన వెల్లుల్లి రెబ్బలు వేసి ఒక నిమిషం తర్వాత కొంచెం ఇంగువ వేసి స్టవ్ ఆఫ్ చేసి పక్కన పెట్టి చల్లారనివ్వండి. –తాళింపు పూర్తిగా చల్లారిన తర్వాత దానిని ముందుగా ఫ్రై చేసి బౌల్ లో ఉంచిన చిక్కుడుకాయలలో వేసి కలపండి. –తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో కొంచెం ఆయిల్ పోసి నానబెట్టిన చింతపండు గుజ్జు మొత్తం తీసి ఆయిల్ లో వేయండి. మంటను మీడియం ఫ్లేమ్ మీద పెట్టుకొని ఈ చింతపండు గుజ్జు నూనెలో బాగా వేగనివ్వండి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసి పాన్ ని పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు ఓ పెద్ద గిన్నె తీసుకొని అందులో చిక్కుకాయముక్కలు తాళింపు మిశ్రమాన్ని,80 గ్రాముల కారం,రుచికి సరిపడా ఉప్పు,అర టీస్పూన్ పసుపు,ముందుగా గ్రైండ్ చేసె పెట్టుకున్న ఆవాలు మెంతుల పొడి వేసి బాగా కలపండి. ఈ పచ్చడిని 2 రోజుల పాటు స్టీల్ గిన్నెలోకానీ,జాడీలోగానీ పెట్టి ఊరనిస్తే చాలు అదిరిపోయే టేస్టీ చిక్కుడకాయ పచ్చడి రెడీ.

# సినిమా న్యూస్



## పెళ్లితో జాన్వీ కపూర్ మరో ప్రయోగానికి రెడీ..!



జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అయింది. కానీ ఇప్పటి వరకు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో కమర్షియల్ సక్సెన్‌ను దక్కించుకోలేక పోయింది. ధడక్ సినిమా నుంచి మొదలుకుని ఇప్పటి వరకు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో చేసిన సినిమాలు చాలానే ఉన్నాయి. కానీ ఏ ఒక్క సినిమా కూడా ఆమెకు నటిగా మంచి పేరు తెచ్చి పెట్టలేదు, హిట్ ను తెచ్చి పెట్టలేదు. అయినా కూడా బాలీవుడ్‌లో మంచి ఆఫర్లను దక్కించుకుంటుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ ఈమె సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో ఈమె ఇప్పటికే దేవర సినిమాను చేసింది. ఆ సినిమా పర్వాలేదు అనిపించినా, అందులో పాత్ర విషయంలో విమర్శలు ఎదుర్కొంది. ఇప్పుడు రామ్ చరణ్ కు జోడీగా పెద్ది సినిమాలో బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. పెద్ది సినిమా కోసం జాన్వీ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో మరో సినిమా బాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసేందుకు గాను జాన్వీ కపూర్ ఆసక్తిగా ఎదురు చూస్తోంది. కానీ ఆమె గత చిత్రాల ఫలితాల కారణంగా పెద్ద ప్రాజెక్ట్‌ల్లో ఆమెకు పెద్దగా ఆఫర్లు రావడం లేదు. దాంతో తప్పని పరిస్థితుల్లో ప్రయోగాత్మక సినిమాలు చేయాల్సి వస్తోంది. ఇటీవల పరమ్ సుందరి, సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమాలతో ప్రేక్షకులను పలకరించిన జాన్వీ కపూర్ నిరాశనే మిగిల్చింది. ఈ ఏడాదిలో జాన్వీ కపూర్ నుంచి వచ్చిన మూడు సినిమాలు కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్‌ను అందుకోలేక పోయాయి. దాంతో మరోసారి జాన్వీ కపూర్ ప్రయోగాన్ని చేసేందుకు రెడీ అయింది. జస్మీత్ కె రీన్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా ఒక సినిమా రూపొందుతోంది. ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. సినిమా వివాహం అనే కాన్సెప్ట్ చుట్టూ తిరుగుతుందని అంటున్నారు. కబీర్ సింగ్, యానిమల్, భూల్ భూలయ్యా 2 వంటి సూపర్ హిట్ సినిమాలను నిర్మించిన మురాద్ ఖేతాని ఈ సినిమాను నిర్మిస్తున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. ఆలియా భట్ తో డార్లింగ్స్ అనే విభిన్నమైన సినిమాను రూపొందించడం ద్వారా విమర్శకుల దృష్టిని ఆకర్షించి, ప్రేక్షకులను మెప్పించిన జస్మీత్ కె రీన్ ఈ సినిమాతో మరోసారి బోల్డ్ కంటెంట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయింది. జాన్వీ కపూర్ యొక్క బోల్డ్ లుక్‌ను ఇప్పటి వరకు చూశాం. కానీ ఈసారి బోల్డ్ పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. జాన్వీ కపూర్ ను ఇప్పటి వరకు చూడని విధంగా జస్మీత్ చూపించడం వల్ల ఆమె కెరీర్‌కి ఖచ్చితంగా ఒక మైలురాయిగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. జాన్వీ కపూర్ మాత్రం ఈ పాత్ర విషయమై ప్రస్తుతానికి మౌనంగా ఉంది. ఆమె నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.


జాన్వీ కపూర్ హీరోయిన్‌గా జస్మీత్ కె రీన్ దర్శకత్వంలో.. గత ఏడాది నాలుగు సినిమాలతో వచ్చిన జాన్వీ కపూర్‌కి దేవర సినిమా కాస్త ఊరటను ఇచ్చిందని చెప్పుకోవచ్చు. కానీ మిగిలిన సినిమాలన్నీ కూడా తీవ్రంగా నిరాశ పరిచాయి. ఇన్ని ఫ్లాప్స్ పడుతున్నా కూడా జాన్వీ కపూర్ కి ఆఫర్లు రావడంకు కారణం ఖచ్చితంగా ఆమె అందం, సోషల్ మీడియాలో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ అనడంలో సందేహం లేదు. ఆమె యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్స్ రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీదేవి కూతురు అయినప్పటికీ ఈమెకు హిట్స్ పడకుంటే ఆఫర్లు వచ్చే అవకాశం తక్కువే. కానీ ఈమె అందంగా కనిపించడం వల్లే హీరోయిన్‌గా ఆఫర్లను దక్కించుకుంటూనే వచ్చింది. కొత్త ప్రాజెక్ట్‌తో జాన్వీ కపూర్ వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సరికొత్త ప్రయోగంతో అయినా జాన్వీ కపూర్‌కి బాలీవుడ్‌లో హిట్ పడేనా చూడాలి.

## రష్మిక మూడో హిట్ కొట్టేనా..?



నేషనల్ క్రష్ రష్మిక మందన్న గత ఏడాది పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. పుష్ప 2 సినిమాతో రష్మిక పాన్ ఇండియా స్టార్‌డం మరింతగా పెరిగింది. దానికి తోడు అంతకు ముందు యానిమల్ సినిమా కారణంగా బాలీవుడ్‌లో సూపర్ హిట్ దక్కించుకుంది. ఆ సినిమా తర్వాత బాలీవుడ్‌లో రష్మిక మందన్న వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. కానీ ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటూ రష్మిక బాలీవుడ్‌లో ముందుకు సాగుతుంది. సల్మాన్ ఖాన్‌తో చేసిన సికిందర్ సినిమా నిరాశ పరచినిప్పటికీ అంతకు ముందు వచ్చిన చావా సినిమా బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రష్మిక మందన్న నటించిన చావా, సికిందర్, కుబేరా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. మూడు సినిమాల్లో ఛావా సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. సికిందర్ సినిమా రష్మిక మందన్న వరుస విజయాలకు బ్రేక్ వేసింది. అయితే సికిందర్ నిరాశ నుంచి కుబేర సినిమాతో రష్మిక బయట పడింది. కుబేర సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, రష్మిక పాత్రకు మంచి స్పందన దక్కింది. ఈ ఏడాదిలో రష్మిక మందన్న నటించిన మరో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అదే థామా. ఈ బాలీవుడ్ సినిమాపై రష్మిక ఫ్యాన్స్ చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ను కేవలం రష్మిక కోసం చూడాలి అనుకునే వారు చాలా మంది ఉన్నారు. అందుకే సినిమాను రష్మిక ను ముందు ఉంచి పబ్లిసిటీ చేస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే సినిమాను ప్రమోట్ చేస్తున్నట్లుగా మీడియా వర్గాల్లో చర్చ జరుగుతోంది. థామా సినిమాలో హీరోగా ఆయుష్మాన్ ఖురానా నటించాడు. ఈ మధ్య కాలంలో ఆయుష్మాన్ ఖురానా నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాలను సొంతం చేసుకోలేదు. దాంతో ఆయన నుంచి సినిమా అంటే ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. కానీ రష్మిక మందన్న ఈ సినిమాలో నటించడం వల్ల ఖచ్చితంగా మంచి మ్యాటర్ ఉన్న సినిమా అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పైగా ఈ సినిమా హర్రర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన కారణంగా బాలీవుడ్ ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తెలుగులోనూ ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సాధారణంగా హిందీ సినిమాలు తెలుగులో నేరుగా విడుదల కావడం చాలా అరుదుగా జరుగుతుంది. రష్మిక కారణంగా థామా సినిమాను అదే రోజు విడుదల చేయబోతున్నారు. అక్టోబర్ 21న బాలీవుడ్‌తో పాటు, టాలీవుడ్ ఇతర సౌత్ భాషల్లోనూ విడుదల కాబోతున్న థామా సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రష్మిక మందన్న రెండు సినిమాలతో హిట్ కొట్టింది. ఈ సినిమా హిట్ అయితే రష్మిక ఖాతాలో మూడో హిట్ పడుతుంది. మరి రష్మిక ఆ మూడో హిట్‌ను సొంతం చేసుకుంటుందా అనేది తెలియాలంటే మరో వారం రోజులు వెయిట్ చేయాల్సిందే. ఇదే ఏడాదిలో ది గర్ల్ ఫ్రెండ్ సినిమా విడుదల కావాల్సి ఉంది.

## సుధీర్ బాబు 'జటాధర'.. సరైన పార్టీ సాంగ్ వచ్చేసింది!



టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఇప్పుడు జటాధర మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటి వరకు కెరీర్ లో వైవిధ్యమైన కంటెంట్ తో అనేక సినిమాలు చేసి తన నటనతో మెప్పించారు. ఇప్పుడు డివోషనల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న జటాధరతో నవంబర్ 7వ తేదీన వరల్డ్ వైడ్ గా సందడి చేయనున్నారు సుధీర్ బాబు. అయితే జటాధర మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన కంటెంట్.. సూపర్ రెస్పాన్స్ అందుకుంటోంది. ఇప్పటి వరకు వచ్చి అప్డేట్స్ అందరినీ ఆకట్టుకోగా.. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. సినిమా నుంచి వరుస అప్డేట్స్ ను విడుదల చేస్తున్నారు. మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండు సాంగ్స్ రిలీజ్ చెయ్యగా.. రీసెంట్ గా మూడో సాంగ్ అప్డేట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వేడిని పెంచండి.. ట్రెండ్ సెట్ చెయ్యి పిల్లోడాతో ఉత్సాహంగా ఉండటానికి సిద్ధంగా ఉండమని చెప్పారు. పార్టీ సాంగ్ పేరుతో మూడో సింగిల్ ప్రోమో విడుదల చేయగా.. మ్యూజిక్ లవర్స్ తోపాటు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ సాంగ్ ను తీసుకొచ్చారు. "పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్ కోసం ట్రెండ్ సెట్ చేశాం. ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా ఇప్పుడు అందుబాటులో ఉంది" అని తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా సాంగ్ వైరల్ గా మారింది. ఫుల్ జోష్ లో ఉన్న సాంగ్.. అందరినీ ఆకట్టుకుని నెట్టింట దూసుకుపోతోంది. బ్యాచిలర్ గా ఎన్నాళ్లింకా.. కిస్ కాచే పట్టరా.. చాలు ఇంకా సింగిల్ లైఫ్.. మింగిలౌదాం పదరా... అంటూ సాగుతున్న పాటలో ముద్దుగుమ్మ శ్రేయ శర్మ తన లుక్స్ తో అదరగొట్టారు. హుషారుగా ఉన్న మ్యూజిక్ కు హీట్ పుట్టించే రేంజ్ లో స్టెప్పులతో మైమరపించారు. సుధీర్ బాబు.. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్స్ లో అదిరిపోయారు. తన స్వాగ్ అండ్ స్టెప్పులతో అలరించారు. ట్రెండ్ సెట్ చేయరా పిల్లోడా సాంగ్ కు గాను శ్రీ మణి అందించిన లిరిక్స్ ను రాయీస్ %ఁ% జైన్ - సామ్ కంపోజ్ చేశారు. సింగర్స్ స్ఫూర్తి జితేందర్, రాజీవ్ రాజ్ తమ గాత్రంలో ప్రాణం పోశారు. ఓవరాల్ గా సాంగ్ అయితే సిల్వర్ స్క్రీన్ పై అదిరిపోయేలా ఉండనుందని అర్థమవుతోంది. మరి హిందీ, తెలుగు భాషల్లో మరికొద్ది రోజుల్లో రిలీజ్ కానున్న జటాధరలో మూడో సింగిల్ ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## ఇప్పుడు దీపికాను సమర్ధించడం అవసరమా షాలిని..?



అర్జున్ రెడ్డి సినిమాతో హీరోయిన్‌గా కెరీర్‌ను ఆరంభించిన షాలిని పాండే ఎంట్రీతోనే అదరగొట్టింది. సౌత్‌లో అంతకు ముందు వరకు ఏ హీరోయిన్ పెట్టని లిప్ లాక్ సీన్స్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. షాలిని పాండే ఖచ్చితంగా బాలీవుడ్ పీస్ అంటూ చాలా మంది కామెంట్స్ చేశారు. అంతే కాకుండా సోషల్ మీడియాలో ఒక్కసారిగా ఆమెకు మంచి డిమాండ్ పెరిగింది. కానీ అర్జున్ రెడ్డి విజయం ఆమె కెరీర్‌ను టర్న్ చేయలేక పోయింది. ఆ సినిమా హిట్ అయింది, సినిమాలోని ఆమె పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆమె మాత్రం ఇండస్ట్రీలో బిజీ కాలేక పోయింది. అర్జున్ రెడ్డి వల్ల కొన్ని సినిమా ఆఫర్లు వచ్చాయి. కానీ అవి పెద్దగా ఆమె కెరీర్‌ను నిలబెట్టలేక పోయాయి. ప్రస్తుతం ఆఫర్ల కోసం ఎదురు చూస్తున్న ఈ అమ్మడు తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో చర్చనీయాంశం అయ్యాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే ఇండస్ట్రీలో హీరోయిన్స్ ఖచ్చితంగా 8 గంటల పని సమయం రూల్ ను పాటించాలని చెబుతూ వస్తుంది. ఆ రూల్ కారణంగానే దీపికా కొన్ని సినిమాలను సైతం వదులుకుంది అనే వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రభాస్‌తో సందీప్ వంగ దర్శకత్వంలో రూపొందుతున్న 'స్పిరిట్' సినిమాతో పాటు, ప్రభాస్ కల్కి 2 సినిమా నుంచి కూడా 8 గంటల వర్కింగ్ రూల్ కారణంగానే దీపికా తప్పుకుందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com